
జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :13 సంచిక :43 శుక్రవారం 16-10-2026 పేజీలు:8 వెల:రు 3/-

https://www.epaperjournalistdiary.com/

ఉగ్రదాడులకు ఇక ఉక్కుపాదమే!

- పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ గట్టి హెచ్చరిక
- దాడులు జరిగితే దీటుగా బదులిస్తాం
- ఉగ్రవాదంపై మారిన భారత్ వ్యూహం
- శాంతిని బలహీనతగా భావించొద్దు
- ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్
- ఉగ్రవాద మూలాలే లక్ష్యంగా చర్యలు
- దేశ భద్రతకు సైనిక సంసిద్ధత కీలకం
- డిజిటల్ యుగంలో కొత్త ముప్పులపై అప్రమత్తం


02

పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది!

- కార్యకర్తలకు రాహుల్ గాంధీ భరోసా
- భయపడొద్దు.. అండగా ఉంటా
- కేంద్రానికి వ్యతిరేకంగా యువత
- బీజేపీలో చేరిన నేతలపై వ్యంగ్యాస్త్రాలు
- ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో టీ పార్టీ
- నిరసనల అనంతరం కార్యకర్తలతో రాహుల్ భేటీ

02





సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

- ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణలను ఖండించిన మంత్రి శ్రీధర్‌బాబు
- సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు ఆందోళన చెందొద్దని భరోసా
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సంస్థకు భారీగా బకాయిలు
- కేసీఆర్ కుటుంబం సింగరేణిని సొంత సంస్థలా మార్చుకుందని విమర్శ
- సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారమని ఆరోపణ
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తాం
- సింగరేణి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

హైదరాబాద్,

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సింగరేణిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. సంస్థ భవిష్యత్తుపై కార్మికులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై శ్రీధర్‌బాబు తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో కార్మికులు -మిగతా 2 లో


02

భారత్‌కు నేపాల్ ప్రధాని

- ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలి విదేశీ పర్యటన
- మూడు రోజుల పర్యటనకు సిద్ధమవుతున్న నేపాల్ ప్రధాని
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు
- భారత సీనియర్ మంత్రులతోనూ సమావేశాలు
- మౌలిక వసతులు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చ
- సరిహద్దు సమస్యలపైనా చర్చించే అవకాశం
- వరదల సమయంలో భారత్ అందించిన సాయానికి కృతజ్ఞతలు
- ఇరు దేశాల సంబంధాల బలోపేతంపై దృష్టి

మతం మారితే రిజర్వేషన్లు కట్


02

యాసంగిలో వరి వద్దు!

ఎల్‌నినో ప్రభావం కోవిడ్ తరహా సంక్షోభం: సీఎం రేవంత్‌రెడ్డి

- రాష్ట్రంలో తీవ్ర నీటి, విద్యుత్ కొరత తప్పేలా లేదు
- రిజర్వాయర్లలో గతేడాది 400 టీఎంసీలు.. ఇప్పుడు 209 టీఎంసీలే
- అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిద్దాం
- వచ్చే 8--10 నెలలు అప్రమత్తంగా ఉండాలి
- దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం.. నవంబర్ తొలి వారంలో ఢిల్లీకి
- కేంద్రాన్ని అదనపు విద్యుత్, నిధులు కోరతాం
- రైతులకు అండగా ఉంటాం.. ఉపాధి హామీతో కూలీలకు పని కల్పిస్తాం

తెలంగాణలో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో నీరు, విద్యుత్ కొరత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం 209 టీఎంసీల నీరే అందుబాటులో ఉందని, తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు యాసంగిలో వరి సాగును వాయిదా వేసుకుని, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని విజ్ఞప్తి చేశారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అఖిలపక్ష సహకారంతో కేంద్రం నుంచి అదనపు విద్యుత్, నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు.


02

‘పబ్‌లో పోలీసులతో గొడవ’.. ‘ఐఏఎస్ అధికారి’ని ‘బదిలీ’ చేసిన ఏపీ ప్రభుత్వం

- బెంగళూరు పబ్‌లో పోలీసులతో గొడవపడిన వికాస్ మర్మత్ బదిలీ
- కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఉన్న ఐఏఎస్ అధికారి
- విధులకు ఆటంకం కలిగించారని పోలీసుల ఫిర్యాదుతో కేసు నమోదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బదిలీ ఉత్తర్వుల జారీ
- సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశం


05

విజయవాడ దుర్గమ్మకు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటం విరాళం

- శ్రీకాకుళం జిల్లాకు చెందిన భక్తుడు దుర్గా శ్రీనివాస్ సమర్పణ
- 494 గ్రాముల బంగారంతో నవరత్నాలతో కిరీటం తయారీ
- దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ ఈ కానుక అందజేత


06




విద్యుత్ కోతలకు మీ వైఫల్యమే కారణం!

- సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు
- బొగ్గు నిల్వలు సిద్ధం చేయడంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపణ
- విద్యుత్ రంగంపై సమీక్షలు నిర్వహించలేదని మండిపాటు
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ
- వైఫల్యాలను అధికారులపైకి నెడుతున్నారని ఆరోపణ
- నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ అదే తీరని వ్యాఖ్య
- ఎల్‌నినోను కోవిడ్‌తో పోల్చడంపై హరీశ్‌రావు అభ్యంతరం
- ప్రభుత్వం తన తప్పిదాలను గుర్తించాలని హితవు

హైదరాబాద్,

తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ విమర్శలు తీవ్రతరమయ్యాయి. రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని విమర్శించారు. అధికారులపై చర్యల హెచ్చరికలు చేసే ముందు పాలనలోని లోపాలను గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు, సరఫరా సమస్యలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు మండిపడ్డారు. అవసరమైన బొగ్గు నిల్వలను ముందుగానే సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు తొమ్మిది నెలలుగా హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. సమస్య తీవ్రతరమైన -మిగతా 2 లో


02

హిందువులపై సామూహిక కాల్పులకు కుట్ర

- షికాగో సమీపంలో 19 ఏళ్ల యువకుడి అరెస్ట్
- అరోరాలోని హిందూ ప్రార్థనా స్థలమే లక్ష్యంగా పథకం
- హిందువులను పెద్ద సంఖ్యలో చంపాలన్న కుట్ర
- భారతీయులపై ద్వేషంతో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు
- కుట్రను గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన భారత్

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం

విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం ‘స్వయం ఏపీ’ బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా -పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక
- ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయమని స్పష్టీకరణ



విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా–2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు.

స్వయం ఏపీ’ బ్రాండ్‌ను అందుబాటు లోకి తెచ్చాం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, -మిగతా 2 లో

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

పది నెలల్లో మోదీ పభుత్వం కూలిపోతుంది!

- కార్యకర్తలకు రాహుల్ గాంధీ భరోసా
- భయపడొద్దు.. అండగా ఉంటా
- కేంద్రానికి వ్యతిరేకంగా యువత
- బీజేపీలో చేరిన నేతలపై వ్యంగ్యాస్త్రాలు
- ఎన్ఎస్యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో టీ పార్టీ
- నిరసనల అనంతరం కార్యకర్తలతో రాహుల్ భేటీ



న్యూఢిల్లీ:
మరో పది నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఎన్ఎస్యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో ఆయన టీ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా భయపడాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దేశ యువత కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలుస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన నాయకులు సైతం ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూసి బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు వారిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కార్యకర్తల్లో ధైర్యం నింపుతూ, కేంద్ర ప్రభుత్వంపై తన రాజకీయ విమర్శలను కొనసాగించారు.

ఉగ్రదాడులకు ఇక ఉక్కుపాదమే!



న్యూఢిల్లీ:
పాకిస్తాన్ నుంచి భారత్‌పై మరోసారి ఉగ్రదాడి జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని స్పష్టం చేశారు. శాంతి, చర్చలకు భారత్ కట్టుబడి ఉన్నంత మాత్రాన దాన్ని బలహీనతగా భావించవద్దని పాకిస్తాన్‌కు తేల్చిచెప్పారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన దేశ భద్రత, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో భారత్ వైఖరిలో నిర్ణయాత్మక మార్పు వచ్చిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గతంలో దాడులను ఖండించడంతో సరిపెట్టుకునే పరిస్థితి నుంచి, ఉగ్రవాదానికి దీటుగా బదులిచ్చే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. దేశానికి ఎదురవుతున్న ముప్పును మూలాల నుంచే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ వైమానిక దాడులు, సర్జికల్ స్ట్రైక్స్ ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అన్నారు. దేశంలో శాంతి నెలకొనాలంటే సైనికంగా బలోపేతం కావడంతోపాటు, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో అప్రమత్తత, సంసిద్ధత అత్యంత కీలకమని పేర్కొన్నారు. సంప్రదాయ యుద్ధ ముప్పులతో పాటు డిజిటల్ సాంకేతికత ద్వారా ఎదురవుతున్న సవాళ్లపైనా రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారం వ్యాప్తి, అస్థిరత సృష్టించడం, అంతరాయాలు కలిగించడం, మోసం, విధ్వంసం వంటి ఐదు రకాల ముప్పులు దేశ భద్రతకు సవాలుగా మారుతున్నాయని వివరించారు.

సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

మొదటి తరువాయి

అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు మిగిల్చి ఆర్థికంగా నష్టపరిచారని విమర్శించారు. గతంలో సంస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించిన నాయకులు ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే లక్ష్యంతోనే బీఆర్ఎస్ నేతలు ప్రైవేటీకరణపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేని విమర్శలను కార్మికులు, ప్రజలు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణి ప్రయోజనాలను కాపాడిందని, ప్రస్తుతం కూడా సంస్థను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి ప్రైవేటీకరణపై వస్తున్న ఆరోపణలకు ఆందోళన చెందకుండా, సంస్థ ప్రయోజనాలు మరియు కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకునే చర్యలపై విశ్వాసం ఉంచాలని ఆయన సూచించారు.

మతం మారితే రిజర్వేషన్లు కట్

సుప్రీంకోర్టు స్పష్టీకరణ



, నేషనల్ బ్యూరో:
హిందూ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు మతం మారితే బీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు వర్తించవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హిందూ సామాజిక వర్గంలో ఉన్న సామాజిక వెనుకబాటుతనం అనేది ఆ వ్యక్తి మతం మారిన తర్వాత ఇతర సామాజిక వర్గాలకు బదిలీ కాదని ప్రశాంత్ కుమార్ మిశ్రా, చంద్రశేఖర్‌లతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. హిందూ మతం నుంచి ఇస్లాం మతంలోకి మారిన వారికి ప్రత్యేకంగా 'బీసీ ముస్లిం' కేటగిరీ కింద రిజర్వేషన్లు కల్పిస్తూ 2024లో తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే.. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం మద్రాస్ హైకోర్టు తీర్పును సమర్థించింది.

హిందువులపై సామూహిక కాల్పులకు కుట్ర

షికాగో, అక్టోబర్ 15
భారతదేశంపై ద్వేషంతో ఇల్లినాయిస్ స్టేట్ షికాగో నగర పరిధిలోని అరోరా ప్రాంతంలో హిందూ ప్రార్థనా మందిరంపై సామూహిక కాల్పులు జరపడానికి కుట్రపన్నిన 19 ఏండ్ల టీనేజర్‌ను యూఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. హిందూ ప్రార్థనా స్థలాన్ని లక్ష్యంగా చేసుకుని సామూహిక కాల్పులు జరపాలని, హిందువులను భారీగా చంపాలని కుట్రపన్నిన అలెగ్జాండ్రోస్ పాపరాకీస్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు.అతడు భారతీయులపై విద్వేషం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమంలో పలు పోస్ట్‌లు పెట్టినట్టు గమనించారు. శ్వేతజాతి ఆధిపత్య భావజాలాన్ని వ్యక్తం చేస్తూ భారత సంతతి ప్రజలపై హింసను ప్రస్తావించే పత్రాన్ని అతని నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. కాగా, యూఎస్‌లోని ప్రార్థనా మందిరం వద్ద సామూహిక కాల్పులకు జరిగిన కుట్రపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

భారత్‌కు నేపాల్ ప్రధాని

-ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలి విదేశీ పర్యటన
-మూడు రోజుల పర్యటనకు సిద్ధమవుతున్న నేపాల్ ప్రధాని
-ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు
-భారత సీనియర్ మంత్రులతోనూ సమావేశాలు
-మౌలిక వసతులు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చ
-సరిహద్దు సమస్యలపైనా చర్చించే అవకాశం
-వరదల సమయంలో భారత్ అందించిన సాయానికి కృతజ్ఞతలు
-ఇరు దేశాల సంబంధాల బలోపేతంపై దృష్టి



నేషనల్ బ్యూరో:
నేపాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాలేంద్ర షా నవంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనకు ఇదే తొలి అధికారిక విదేశీ పర్యటన కానుంది. మార్చిలో బాధ్యతలు చేపట్టిన ఆయన, మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు సీనియర్ మంత్రులతో సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. గతంలో నేపాల్ ప్రధానులుగా బాధ్యతలు చేపట్టిన పలువురు నేతలు తమ తొలి విదేశీ పర్యటనకు చైనాను ఎంచుకోగా, బాలేంద్ర షా భారత్‌కు రావాలని నిర్ణయించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని విస్తరించడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మౌలిక వసతుల అభివృద్ధి, జలవిద్యుత్ ప్రాజెక్టులు, సరిహద్దు సమస్యలు ప్రధాన చర్చనీయాంశాలుగా ఉండనున్నాయి. ఇరు దేశాలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాంతీయ సహకారంపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.ఇటీవల ఆగస్టులో భోటెకోషి ప్రాంతంలో సంభవించిన వరదల అనంతరం భారత్ నేపాల్‌కు 130 టన్నులకు పైగా సహాయ సామగ్రిని పంపించింది. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని కూడా అందించింది. ఈ సహాయానికి నేపాల్ ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. బాలేంద్ర షా పర్యటనతో భారత్--నేపాల్ సంబంధాల్లో కీలక అంశాలపై చర్చలకు అవకాశం ఏర్పడనుంది.

యాసంగిలో వరి సాగు వద్దు!

-రాష్ట్రంలో తీవ్ర నీటి, విద్యుత్ కొరత తప్పేలా లేదు
-రిజర్వాయర్లలో గతేడాది 400 టీఎంసీలు.. ఇప్పుడు 209 టీఎంసీలే
-అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిద్దాం
-వచ్చే 8--10 నెలలు అప్రమత్తంగా ఉండాలి
-దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం.. నవంబర్ తొలి వారంలో ఢిల్లీకి
- కేంద్రాన్ని అదనపు విద్యుత్, నిధులు కోరతాం
-రైతులకు అండగా ఉంటాం.. ఉపాధి హామీతో కూలీలకు పని కల్పిస్తాం



హైదరాబాద్,
సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం తీవ్ర నీటి, విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ విపత్తు కోవిడ్ తరహాలో ప్రజల జీవితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. యాసంగిలో వరి సాగును వాయిదా వేసుకోవాలని, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఆరుతడి పంటలకే పరిమితం కావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గురువారం మంత్రులతో ఎల్‌నినో పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన అనంతరం సచివాలయంలో సీఎం మీడియాతో మాట్లాడారు. శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరిస్తున్న ఈ ప్రకృతి విపత్తును తేలిగ్గా తీసుకోలేమన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని, రాష్ట్రంలోనూ సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు. రాబోయే 8 నుంచి 10 నెలలపాటు ప్రభావం కొనసాగే అవకాశం ఉన్నందున ప్రభుత్వ శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 400 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా బేసిన్‌లో నీటి నిల్వలు సుమారు 72 శాతం, గోదావరి బేసిన్‌లో 40 శాతం మేర తగ్గినట్లు వివరించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు తాగునీరు అందించాల్సిన అవసరం ఉన్నందున నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని చెప్పారు. రానున్న నెలలు అత్యంత కీలకమని, మళ్లీ వర్షాలు వచ్చే వరకు నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. నీటి కొరత వ్యవసాయంతోపాటు పరిశ్రమలపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గతంలో సుమారు 14 వేల మెగావాట్ల స్థాయి నుంచి ప్రస్తుతం 20 వేల మెగావాట్లకు చేరిందని తెలిపారు. రైతులు ఇప్పటికే సాగు చేసిన పంటలు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయితే నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున యాసంగిలో వరి సాగును తగ్గించాలని, ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పంటలు వేయకుండా ఉండే రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్ తొలి వారంలో తన నేతృత్వంలో అఖిలపక్ష ప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు విద్యుత్, అవసరమైన నిధులు కోరనున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా విపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక వార్‌రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. ఐఏఎస్ అధికారి రామకృష్ణారావుకు సంబంధిత బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతోపాటు, ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ కూలీలకు పని కల్పించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

విద్యుత్ కోతలకు మీ వైఫల్యమే కారణం!

మొదటి తరువాయి

తర్వాత అధికారులను సస్పెండ్ చేస్తామంటూ హెచ్చరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తన తప్పిదాలను అధికారులపైకి నెట్టిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాలు, ముందస్తు ప్రణాళికల్లో లోపాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని కోవిడ్ తరహా సంక్షోభంతో ముఖ్యమంత్రి పోల్చడంపైనా హరీశ్‌రావు స్పందించారు. ప్రకృతి విపత్తును ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎల్‌నినో కంటే ప్రభుత్వ పాలనే పెద్ద విపత్తుగా మారిందంటూ విమర్శించారు. అధికారులపై చర్యల హెచ్చరికలు చేసే బదులు, విద్యుత్ సంక్షోభానికి దారితీసిన కారణాలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..ఇదే మా విధానం.

మొదటి తరువాయి

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు

మాంసం తినే మహిళలు వందేండ్లు బతికే చాన్స్

-వందేళ్లు జీవించే అవకాశంపై చైనా అధ్యయనంలో ఆసక్తికర అంశాలు
-శాకాహారులతో పోలిస్తే 44 శాతం అధిక అవకాశమని వెల్లడి
-80 ఏళ్లు దాటిన ఐదు వేల మంది మహిళలపై పరిశోధన
-బరువు తక్కువగా ఉన్న మహిళల్లోనే ఈ వ్యత్యాసం
-బరువు ఎక్కువగా ఉన్నవారిలో కనిపించని తేడా
-అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురణ



బీజింగ్

మాంసాహారం తినే మహిళలు వందేళ్లు జీవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చైనాలో నిర్వహించిన ఓ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా బరువు తక్కువగా ఉన్న మాంసాహార మహిళలు, శాకాహారం తీసుకునే మహిళలతో పోలిస్తే వందేళ్లు జీవించే అవకాశం 44 శాతం అధికంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే, ఈ ఫలితాలు అన్ని మహిళలకూ వర్తిస్తాయని భావించకూడదని, అధ్యయనంలో గుర్తించిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చైనీస్ లాంగిట్యూడినల్ హెల్తీ లాంగివిటీ సర్వేలో భాగంగా 80 ఏళ్లు దాటిన సుమారు ఐదు వేల మంది మహిళల ఆరోగ్య వివరాలను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లు, శరీర బరువు, దీర్ఘాయుష్షు మధ్య ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేశారు. ఈ పరిశోధన ఫలితాలు అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమయ్యాయి. అధ్యయనం ప్రకారం, బరువు తక్కువగా ఉన్న మహిళల్లో మాంసాహారం తీసుకునేవారు వందేళ్ల వరకు జీవించే అవకాశంలో శాకాహారులతో పోలిస్తే ఎక్కువగా ఉన్నారు. అయితే, అధిక బరువు ఉన్న మహిళల్లో శాకాహారం, మాంసాహారం తీసుకునేవారి మధ్య ఇలాంటి వ్యత్యాసం కనిపించలేదు. గతంలో శాకాహారం తీసుకునేవారే ఎక్కువ కాలం జీవిస్తారనే అభిప్రాయాలు కొన్ని అధ్యయనాల్లో వ్యక్తమయ్యాయి. తాజా పరిశోధన మాత్రం ఆహారపు అలవాట్లతో పాటు శరీర బరువు, వయసు, మొత్తం ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఈ ఒక్క అధ్యయనం ఆధారంగా మాంసాహారమే దీర్ఘాయుష్షుకు కారణమని నిర్ధారించలేం.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-కిషన్ నగర్, చించోడ్, అయ్యవారిపల్లి, వెంకట్ రెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.. గ్రామ పంచాయతీ భవనాలకు భూమిపూజ



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

కిషన్ నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

కిషన్ నగర్ గ్రామంలో 1,020 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో మొదటి విడతలో 43 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో దశలో మరో 10 ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరో 10 ఇళ్లను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిషన్ నగర్‌లో 48 మహిళా సంఘాలు ఆదర్శవంతంగా పనిచేస్తుండటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ గ్రామ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

చించోడ్‌లో రేషన్ కార్డుల పంపిణీ.. బీటీ రోడ్డుకు శంకుస్థాపన

చించోడ్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 2.75 కోట్లతో హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన చించోడ్ నుంచి వెంకట్ రెడ్డి పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాధారిత పంటల సాగు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా మరో రెండు గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అయ్యవారిపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

అయ్యవారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

వెంకట్ రెడ్డి పల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ.. తండాలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం

వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పూసల గడ్డ తండాలో 24 గంటల విద్యుత్ సరఫరాను, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగారి రవి,తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్,సర్పంచులు బాబు నాయక్, నర్సమ్మ, నర్సింహులు, శ్రీనివాస్, రమేష్ నాయక్, శివకుమార్, రామకృష్ణ,వడ్ల జంగయ్య ,మల్లేష్,చందు నాయక్, నాయకులు ముబారక్ అలీ ఖాన్ ,రాజు,కుమార్ నాయక్, శ్రీధర్ రెడ్డి, అనంతం, ప్రకాష్ గౌడ్, కట్ట వెంకటేష్, భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తిగాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సోలిపూర్ భవానీమాత ఆలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో భవానీమాత ఆలయాన్ని సందర్శించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ జగదేవి దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశాల విశ్వం దంపతులు, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కౌన్సిలర్ సి పెంటయ్య మురళీమోహన్ కొప్పునూరి ప్రవీణ్ బచ్చలి నరేష్, శిరీష అనిల్ కుమార్ , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు లత శ్రీశైలం గౌడ్,ముబారక్ అలీ ఖాన్,సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ నియోజకవర్గం కన్వీనర్ జాంగారి రవి, జంగయ్య, శ్రీను నాయక్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి!యువతకు స్ఫూర్తి ప్రదాత కలాం ఆశయాలను కొనసాగించాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఈ సందర్భంగా కలాం సేవలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి, విద్యార్థులు మరియు యువతకు అందించిన స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కౌన్సిలర్ మురళి మోహన్, దిలీప్,ముబారక్ అలీ ఖాన్,సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,మల్లేష్ కొమ్మగంటి శ్రీహరి గౌడ్, బుడ్డ నరసింహ లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, మంగ మధు మంగ అశోక్,లైక్, జంగయ్య, సాయి కుమార్ చేగూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబ్బ లక్ష్మయ్య, రఫీక్ పటేల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా!

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ పట్టణంలో 17 మంది.. ఫరూక్‌నగర్ మండలంలో 5 మంది లబ్ధిదారులకు ఆర్థిక చేయూత



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు, ఫరూక్‌నగర్ మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు.

ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా
పేద, మధ్యతరగతి కుటుంబాలకు తమ ఆడబిడ్డల వివాహాలు ఆర్థికంగా భారంగా మారకుండా ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తోందని, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం
తమ కుమార్తెల వివాహాల కోసం ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, తహసిల్దార్ నాగయ్య,, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్ దిలీప్ , మురళీ మోహన్ (అప్పి), ముబారక్ అలీ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ , భాగ్యలక్ష్మి, నీళ్ళ రవీందర్ గౌడ్,మంగ మధు, మంగ అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రెండు గంటలు అదనం

సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడాను

రైతుల పంటల రక్షణకే ప్రభుత్వ ప్రాధాన్యం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు పిలుపు

షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో వెల్లడి

రంగారెడ్డి జిల్లా బ్యూరో,
అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
ఎల్ నినో ప్రభావంతో తలెత్తుతున్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో పంటలు చేతికందే వరకు రైతులకు రెండు గంటల పాటు అదనపు విద్యుత్ సరఫరా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం వల్ల నీటి కొరత, విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో కరోనా సంక్షోభాన్ని ఏ విధంగా సమైక్యంగా ఎదుర్కొన్నామో, ప్రస్తుత ప్రకృతి విపత్తును కూడా అదే స్ఫూర్తితో అధిగమించాల్సి ఉందన్నారు. ప్రజల నిత్యావసరాలైన తాగునీరు, విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పొదుపు చేయాలని పిలుపునిచ్చారు.ఇటీవల ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన అనంతరం, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో సమావేశమైనట్లు ఆయన వెల్లడించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పంటలు చివరి దశకు చేరాయని, మరో 15 నుంచి 20 రోజులు గడిస్తే చేతికి వస్తాయని వివరించి, రైతులకు మెరుగైన విద్యుత్ అందించాలని అలాగే అదనంగా మరో రెండు గంటలు కరెంటు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, రాబోయే 15-20 రోజుల పాటు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్, మాజీ మార్కెట్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, కళ్యాణ్ కార్ దిలీప్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, ముబారక్, కాంగ్రెస్ నాయకులు మంగ మధు, ఇబ్రహీం, లింగారెడ్డి గూడా అశోక్, బుడ్డ నరసింహ, రఫిక్ పటేల్, శ్రీహరి గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులు తమ వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి

-ఉద్యమకారులకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ జెడ్పిటిసి పి. వెంకట్ రాంరెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో,
అక్టోబర్ 25 (జర్నలిస్ట్ డైరీ)
తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాటం చేసిన ఉద్యమకారులు తమ ఉద్యమానికి సంబంధించిన వివరాలను తెలంగాణ ఉద్యమకారుల కోసం ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఫరూఖ్‌నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో అరెస్టయిన వారు, జైలుకు వెళ్లిన వారు, వివిధ రకాల ఉద్యమాల్లో పాల్గొన్న వారు, ఉద్యమ సమయంలో గాయపడిన వారు తదితరులంతా తమ వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వెంకట్ రాంరెడ్డి తెలిపారు. స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి షాద్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగుతుందని పేర్కొన్నారు. ర్యాలీలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నాగులపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

- పాలకమండలి నాయకులతో కలిసి కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి....



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లపురం రాధిక అశోక్ రెడ్డి పాలకమండలి నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు పాత రేషన్ కార్డుల స్థానంలో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోంది. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సేవలు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి రానున్నాయి.
ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందించేందుకు గ్రామ పంచాయతీ పాలకమండలి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు తమకు సంబంధించిన రేషన్ కార్డు వివరాలను సరిచూసుకుని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి శంకర్, జిపిఓ నిర్మల, ఉప సర్పంచ్ సుమన్ గౌడ్, వార్డు సభ్యులు బొరయ్య, స్వామి, కుమార్, గ్రామ పెద్దలు పాండు గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయులు లత,గీత, గ్రామ పంచాయతీ సిబ్బంది కుమార్, కారోబర్ నరసింహ, గ్రామస్థులు యాదయ్య, నరసింహ రెడ్డి, శివ శంకర్,కుమార్ ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు అమ్మవారి చీరలు.. తొమ్మిది మందికి వెండి ప్రతిమలు

కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్ ఆధ్యాత్మిక వైభవం

7వ వార్డులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ)
షాద్ నగర్ మున్సిపాలిటీ 7వ వార్డులో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వార్డులోని ఆడపడుచులందరికీ దసరా చిరుకానుకగా అమ్మవారి చీరలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీన సాయంత్రం 7 గంటల నుంచి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 18వ తేదీన సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 8 గంటల లోపు తీసుకొచ్చిన బతుకమ్మలను మాత్రమే లక్కీ డ్రాలో చేర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయానికి అనుగుణంగా అన్ని రకాల పూలతో సుమారు 1.5 అడుగుల ఎత్తులో బతుకమ్మలను తయారు చేయాలని కోరారు. 19వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు చండీ హోమం నిర్వహించనున్నారు. 20వ తేదీ దసరా పర్వదినం సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి బతుకమ్మలు తయారు చేసిన వారిలో తొమ్మిది మంది విజేతలకు అమ్మవారి వెండి ప్రతిమలను బహూకరించనున్నారు. ఈ బహుమతులను షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. అదే రోజు జమ్మి పూజ, దసరా ఉత్సవాలు, బాణసంచా కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో వేడుకలను నిర్వహించనున్నట్లు కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వార్డులోని ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు!

-ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

-ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక హోమం,అర్చనలు.. భక్తులకు అన్నదానం



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
దేవీ నవరాత్రుల సందర్భంగా రైతు కాలనీలోని కోట మైసమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారగా, అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం
దేవీ నవరాత్రుల్లో ప్రతి రోజూ అమ్మవారిని ఒక్కో రూపంలో అలంకరించి పూజించడం విశేషం.ఇందులో భాగంగా ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమ్మవారి సన్నిధిలో సంప్రదాయబద్ధంగా హోమం నిర్వహించడంతో పాటు ప్రత్యేక అర్చనలు చేశారు.భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆశీస్సులు పొందారు.
నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులలో భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తున్నాయి.
భక్తులకు అన్నదాన కార్యక్రమం
దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.
భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు
దేవీ నవరాత్రుల నేపథ్యంలో రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల ప్రతి రోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు.
అమ్మవారి కృపతో ప్రజలందరికీ మేలు జరగాలని, సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, ప్రేమలత యుగేందర్, పాలమాకుల చెన్నయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కాట్న రవీందర్,కాంటెస్టెడ్ కౌన్సిలర్స్ చేరుకు శివ,సలీం, నాయకులు రాందాస్,దినేష్ సాగర్ బుచ్చయ్య నాయక్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని నీళ్లు నల్లగొండకే పోతే.. పాలమూరు ఎట్లా బతకాలి?


కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 299 టీఎంసీలపై జేపసీ ప్రశ్నలు

పాలమూరు--రంగారెడ్డి రైతాంగానికి సాగునీటి కేటాయింపులు స్పష్టం చేయాలని డిమాండ్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 15 (జర్నలిస్ట్ డైరీ) :
కృష్ణా నదిలో తెలంగాణకు కేటాయించిన 299 టీఎంసీల నీటిలో పాలమూరు--రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి ఎంత నీరు దక్కుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ కన్వీనర్ టి.జి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.
299 టీఎంసీల నీటి వాటా పంపిణీపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువకు 125 టీఎంసీలు, దిండి, మూసీ ప్రాజెక్టులకు 15 టీఎంసీలు, ఏఎంఆర్ లిఫ్ట్‌కు 30 టీఎంసీలు, ఎస్ఎల్‌బీసీ పూర్తయితే మరో 30 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌కు 90 టీఎంసీలు, నదీ ప్రవాహంలో 9 టీఎంసీలు వృథాగా పోతాయని పేర్కొంటున్న లెక్కల నేపథ్యంలో పాలమూరు--రంగారెడ్డి జిల్లాల రైతులకు మిగిలే నీటి వాటా ఎంత అనేది ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. నల్లగొండ జిల్లా రైతులకు సాగునీరు అందించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అదే సమయంలో పాలమూరు రైతాంగ ప్రయోజనాలు కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీటి అవసరం లేదా? తమ జిల్లాలకు సాగునీటి వాటా ఎంత? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. దిండి ఎత్తిపోతల ప్రాజెక్టుపై పునఃసమీక్ష చేసి పాలమూరు రైతాంగానికి న్యాయం చేయాలని, పాలమూరు--రంగారెడ్డి జిల్లాల సాగునీటి అవసరాలకు తగిన నీటి కేటాయింపులు కల్పించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంత రైతులకు కూడా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అదేవిధంగా నక్కలగండి లిఫ్ట్ ద్వారా గొట్టిముక్కల రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి శివన్నగుండెకు గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ప్రత్యామ్నాయ ప్రతిపాదనను ప్రభుత్వం సాంకేతికంగా పరిశీలించాలని టి.జి. శ్రీనివాస్ కోరారు. రెండు జిల్లాల రైతాంగానికి నష్టం కలగకుండా శాస్త్రీయమైన, న్యాయమైన నీటి పంపిణీ విధానాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. “నల్లగొండ రైతులకు నీళ్లు కావాలి.. పాలమూరు రైతులకూ నీళ్లు కావాలి. ఒక ప్రాంతానికి సాగునీరు అందించే క్రమంలో మరో ప్రాంత రైతాంగం నష్టపోకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలి. రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అందరికీ న్యాయం జరిగే పరిష్కారం చూపాలి” అని టి.జి. శ్రీనివాస్ పేర్కొన్నారు.

పరిగి మున్సిపాలిటీలో ‘వేతన’ మాయాజాలం: తెరవెనుక ఏం జరుగుతోంది?






జర్నలిస్ట్ డైరీ పరిగి అక్టోబర్ 15
పరిగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు గురువారం సడన్‌గా పనులు బంద్ చేసి ధర్నా బాట పట్టారు . అయితే ఈ సమ్మె వెనుక అసలు కథ వేరే ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొన్నేళ్ల పాటు కలెక్టర్ అనుమతి లేకుండానే, కేవలం బాడీ తీర్మానంతో కొందరు కార్మికులు అదనంగా జీతాలు పెంచుకుని తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వం తెచ్చిన సమాన వేతన నిబంధనలను ప్రస్తుత కమిషనర్ అమలు చేస్తుండటంతో, తమ అదనపు జీతాలకు గండి పడడంతో తమ వ్యవహారమంతా ఎక్కడ బయటపడుతుందో అనే భయంతోనే ఔట్సోర్సింగ్ లో పనిచేసే అందరి కార్మికులను రెచ్చగొట్టి ఉదయం నుండి కార్మికులను విధులకు రానివ్వకుండా, రాష్ట్రవ్యాప్త ధర్నాకు తీసుకెళ్తామన్న నెపంతో,తమ వ్యవహారం పక్కదారి పట్టే విధంగా కొందరి కార్మికుల లబ్ధికోసం ఈ విదంగా ,వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి . మూడేళ్ల పాటు కలెక్టర్ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని అదనపు జీతాల రూపంలో ఎలా చెల్లించారు? నిధుల మాయాజాలం ఎవరి కనుసన్నల్లో జరిగింది? అనే అంశాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి పరిగి మున్సిపల్ కమిషనర్ దగ్గర ఒక రోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ధర్నాకు అనుమతి తీసుకోనీ.ధర్నాకు వెళ్లకుండా పరిగిలోనే కాలయాపన చేస్తూ అందరి కార్మికుల చేత విధులు బహిష్కరించేటట్లు చేయడానికి గల కారణాలు ఏమిటి అనే విషయంపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

కమిషనర్ వివరణ:
ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా... “గతంలో బాడీ తీర్మానంతో మున్సిపల్ పరిధిలో పనిచేసే కొంతమంది కార్మికులకు మాత్రమే వేతనాలు పెంచుకున్న మాట వాస్తవమే. నిబంధనల ప్రకారం కలెక్టర్ అనుమతి తప్పనిసరి. అయినప్పటికీ అవేమీ పాటించకుండా బాడీ తీర్మానంతోనే కొంతమందికి మాత్రమే జీతాలు పెంచుకోవడం జరిగిందని తెలిపారు, ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు, వెల్లడించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భూ రీ-సర్వేకు సన్నాహాలు: 20 మండలాల్లో 40 ప్రత్యేక బృందాల నియామకం

జర్నలిస్ట్ డైరీ వికారాబాద్ అక్టోబర్ 14
వికారాబాద్ జిల్లాలో భూముల సమగ్ర రీ-సర్వే నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. సీసీఎల్ఏ (CCLA), సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో కార్యాచరణ సిద్ధమైంది. జిల్లా పరిధిలోని 20 మండలాల్లో ఒకేసారి క్షేత్రస్థాయి రీ-సర్వే నిర్వహించేందుకు గాను మొత్తం 40 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.ప్రతి మండలానికి రెవెన్యూ ఆఫీసర్ (నాయబ్ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), జూనియర్ అసిస్టెంట్ లేదా గ్రామ పంచాయతీ అధికారి (ఫీల్డ్), మరియు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లతో కూడిన రెండు ప్రత్యేక బృందాలు బాధ్యతలు చేపట్టనున్నాయి. జిల్లాలోని 61 రెవెన్యూ గ్రామాల్లో సర్వే ప్రక్రియ సజావుగా సాగేలా గ్రామసభల నిర్వహణ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. రైతులు, స్థానిక ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా పారదర్శకంగా భూ కొలతలు, రికార్డుల నమోదు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. క్షేత్రస్థాయిలో సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు ఆర్డీవోలతో పాటు జిల్లా ఉన్నతాధికారులు సమీక్షించనున్నారు.



Accordingly, the schedule for conducting Grama Sabhas in the remaining (61) cadastral villages is furnished below for necessary action.

Sl.No.	Name of the Revenue Division	Name of the Revenue Mandal	Name of the Revenue Village	Total Extent Ac.gts	Grama Sabha Schedule
1	Vikarabad	Vikarabad	Ainapur	502.24	16.10.2026
2	Vikarabad	Vikarabad	Dyacharam	760.28	16.10.2026
3	Vikarabad	Dharur	Haridasapally	592.38	16.10.2026
4	Vikarabad	Dharur	Ausupally	375.38	16.10.2026
5	Vikarabad	Marpally	Allapur	409.05	16.10.2026
6	Vikarabad	Mominpet	Syedalipur	1050.22	16.10.2026
7	Vikarabad	Mominpet	Yenkepally	1436.10	16.10.2026
8	Vikarabad	Nawabpet	Attapur	585.20	16.10.2026
9	Vikarabad	Pudur	Bakapur	710.07	16.10.2026
10	Vikarabad	Parigi	Yabajiguda	865.37	16.10.2026
11	Vikarabad	Parigi	Barkatpalle	1171.23	16.10.2026
12	Tandur	Bomraspet	Dupcherla	1407.19	16.10.2026
13	Tandur	Bomraspet	Nagireddipalli	873.32	16.10.2026
14	Tandur	Kodangal	Chinna Nandigam	1159.14	16.10.2026
15	Tandur	Basheerabad	Kuppankote	655.37	16.10.2026
16	Tandur	Basheerabad	Kothlapur.B	1238.25	16.10.2026
17	Tandur	Tandur	Enhettipally	352.33	16.10.2026
18	Tandur	Tandur	Gumbhanpally	885.19	16.10.2026
19	Vikarabad	Vikarabad	Kamareddyguda	692.34	17.10.2026
20	Vikarabad	Dharur	Kacharam	747.33	17.10.2026
21	Vikarabad	Marpally	Mallikarjunagiri	627.06	17.10.2026
22	Vikarabad	Marpally	Darsulapally	901.32	17.10.2026
23	Vikarabad	Pudur	Sirigaipally	341.16	17.10.2026
24	Vikarabad	Parigi	Basireddipalle	759.08	17.10.2026
25	Vikarabad	Parigi	Babapur	638.16	17.10.2026
26	Tandur	Bomraspet	Chowderpalli	1131.04	17.10.2026
27	Tandur	Kodangal	Udimeshwar	1156.26	17.10.2026
28	Tandur	Basheerabad	Gangwar	825.09	17.10.2026
29	Tandur	Basheerabad	Inderched	745.20	17.10.2026
30	Tandur	Tandur	Chinthamanipatnam	985.18	17.10.2026
31	Vikarabad	Kulkacharla	Salveed	990.20	23.10.2026
32	Vikarabad	Nawabpet	Mubarakpur	746.02	23.10.2026
33	Vikarabad	Pudur	Pudugurthy	641.30	23.10.2026
34	Vikarabad	Doma	Badempally	982.00	23.10.2026
35	Vikarabad	Doma	Butla Chandaram	744.30	23.10.2026
36	Tandur	Dudyal	Machanpalli	638.06	23.10.2026
37	Tandur	Dudyal	Chilmalmaitwar	2792.13	23.10.2026
38	Tandur	Doulathabad	Saleempur	370.23	23.10.2026
39	Tandur	Doulathabad	Kowdeed	854.18	23.10.2026
40	Tandur	Peddemul	Hanmapur	737.39	23.10.2026
41	Tandur	Peddemul	Rukmapur	733.15	23.10.2026
42	Vikarabad	Kulkacharla	Ghanapur	1007.38	24.10.2026
43	Vikarabad	Kulkacharla	Puttapahad	1330.00	24.10.2026
44	Vikarabad	Bantwaram	Mangraspally	871.29	24.10.2026
45	Vikarabad	Bantwaram	Madhvapur	737.14	24.10.2026
46	Tandur	Yalal	Kishtapur	678.04	24.10.2026
47	Tandur	Yalal	Girjapur	558.29	24.10.2026
48	Vikarabad	Doma	Lingampally	600.00	24.10.2026
49	Vikarabad	Doma	Donga Yenkepally	750.32	24.10.2026
50	Tandur	Doulathabad	Chandrakal	611.29	24.10.2026
51	Tandur	Doulathabad	Balampet	829.15	24.10.2026
52	Tandur	Peddemul	Duggapur	918.33	24.10.2026
53	Vikarabad	Kulkacharla	Ippaipally	1082.01	26.10.2026
54	Vikarabad	Bantwaram	Yacharam	1055.26	26.10.2026
55	Vikarabad	Kotepally	Mansapur	677.16	26.10.2026
56	Tandur	Yalal	Bagalpally	671.27	26.10.2026
57	Vikarabad	Kotepally	Duryapur	318.00	27.10.2026
58	Vikarabad	Chowdapur	Lingampally	661.27	27.10.2026
59	Vikarabad	Chowdapur	Mogullapally	910.12	27.10.2026
60	Vikarabad	Kotepally	Kareempur	791.13	28.10.2026
61	Vikarabad	Chowdapur	Veerapur	1011.02	28.10.2026

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

దర్శి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎస్పీ

-ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు -జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు





దర్శి, ఒంగోలు,ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ గురువారం దర్శి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలు,గాంధీనగర్ లోని ప్రాథమిక పాఠశాల, చింతల పాలెం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మరియు చెక్ పోస్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాకపోకల మార్గాలు, రూట్ మ్యాప్‌లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ క్రమంలో దర్శి మున్సిపల్ పరిధిలోని మూడు సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లను సందర్శించి, ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ స్టేషన్లో ఉండటం, గతంలో జరిగిన సంఘటనలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

దర్శి మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డులు, 14 పోలింగ్ లొకేషన్లు, 51 పోలింగ్ స్టేషన్లు ఉండగా, సుమారు 29 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రత్యర్థి అభ్యర్థులు సహా పోటీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి,ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రక్రియ లో నిన్నటి నుంచి దర్శి మున్సిపల్ పరిధిలో మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత నెల రోజులుగా విస్తృతంగా పల్లె నిద్ర కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల విజిట్,సమస్యాత్మక గ్రామాల పర్యటనలు, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలు పరచటం, రౌడీషీటర్లు(చెడు నడత గల వ్యక్తులు),ట్రబుల్ మాంగర్స్ ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా అడిషనల్ ఎస్పీ యన్.యుగంధర్ బాబు, దర్శి డిఎస్పీ బాల మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, దర్శి సీఐ నాగమల్లేశ్వర రావు, , దర్శి ఎస్సై ఏడుకొండలు మరియు సిబ్బంది ఉన్నారు.

మహిళాశక్తికి రాష్ట్రపతి ముర్ము స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు

-ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి: సీఎం చంద్రబాబు
-విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి, సీఎం
-గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు తేవడమే మేళా ఉద్దేశం
డ్వాక్రా సంఘాలను -పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని వెల్లడి
-త్వరలో డ్వాక్రా సంఘాల టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు కావాలన్న సీఎం





విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ ;
విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు.

మహిళా శక్తిని చాటేందుకే ఈ మేళా ఏర్పాటు

మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 650 స్టాళ్లు మహిళల నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఉత్పత్తులు జాతీయ ఉత్పత్తులుగా మారాలని ఆకాంక్షించారు.

డ్వాక్రా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక చరిత్ర సృష్టిస్తోందన్న చంద్రబాబు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ప్రారంభించిన డ్వాక్రా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక చరిత్ర సృష్టిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాలు రూ.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటూ, లక్ష కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్నాయని, త్వరలోనే ఇది రూ.10 లక్షల కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నామని ధీమా త్వరలోనే పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆరు కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తి ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే తమ ఆశయమని సీఎం స్పష్టం చేశారు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యం

-ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు
-అద్దంకి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎస్పీ





అద్దంకి,ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ గురువారం అద్దంకి మున్సిపాలిటీ పరిధి లోని కట్టక్రింద పాలెం స్కూల్, ఎన్టీఆర్ నగర్ లో పాఠశాల, ప్రకాశం జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూలు లోని పోలింగ్ కేంద్రాలను మరియు చెక్ పోస్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాకపోకల మార్గాలు, రూట్ మ్యాప్‌లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత తదితర అంశాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డులు, 22 పోలింగ్ లొకేషన్లు, 49 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 31 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన అనంతరం ఒంగోలు, అద్దంకి, చీమకుర్తి, దర్శి ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. నగదు, అక్రమ మద్యం, ఇతర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువులను పంపిణీ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా అదనపు పోలీసు బలగాలను కూడా సిద్ధంగా ఉంచమన్నారు.ఎన్నికల నేపథ్యంలో ప్రవేట్ లైసెన్సు ఆయుధాలను ముందస్తుగా డిపాజిట్ చేయించే చర్యలు చేపట్టడం జరిగిందని, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు, నిరాధార వార్తలు, ప్రజలను రెచ్చగొట్టే పోస్టులు చేయవద్దన్నారు.ఎన్నికల సమయంలో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రత్యర్థి అభ్యర్థులు సహా పోటీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి, ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ యన్.యుగంధర్ బాబు, దర్శి డిఎస్పీ బాలమురళి కృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, అద్దంకి సీఐ సుబ్బరాజు మరియు సిబ్బంది ఉన్నారు.

'పబ్‌లో పోలీసులతో గొడవ'.. 'ఐఏఎస్ అధికారి'ని 'బదిలీ' చేసిన ఏపీ ప్రభుత్వం

-బెంగళూరు పబ్‌లో పోలీసులతో గొడవపడిన వికాస్ మర్మత్ బదిలీ
-కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఉన్న ఐఏఎస్ అధికారి
-విధులకు ఆటంకం కలిగించారని పోలీసుల ఫిర్యాదుతో కేసు నమోదు
-ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బదిలీ ఉత్తర్వుల జారీ
-సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశం



కుప్పం,అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
బెంగళూరులోని ఓ పబ్‌లో పోలీసులతో గొడవపడిన ఘటనలో ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్‌పై బదిలీ వేటు పడింది. 'కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ' (కాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను వెంటనే బాధ్యతల నుంచి తప్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖలో (జీఏడీ) రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.బదిలీ ఉత్తర్వులను

జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఈ బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. 'కాడా' ప్రాజెక్ట్ డైరెక్టర్ పోస్టుకు వెంటనే ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు సూచించారు.

బెంగళూరులోని రెసిడెన్సీ రోడ్డులో ఉన్న ఓ పబ్‌లో ఈ ఘటన

అక్టోబర్ 10న తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో బెంగళూరులోని రెసిడెన్సీ రోడ్డులో ఉన్న ఓ పబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, వయసు నిర్ధారణ కోసం కస్టమర్ల గుర్తింపు పత్రాలు అడిగారు. ఈ క్రమంలో వికాస్ మర్మత్, ఆయన స్నేహితులు పోలీసులతో వాగ్వాదానికి దిగి, వారిని దూషించి విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణలు వచ్చాయి.

బెంగళూరు కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ఈ ఘటనపై పోలీస్ ఇన్‌స్పెక్టర్ అరుణ్ సాలుంకే ఫిర్యాదు మేరకు బెంగళూరు కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో వికాస్ మర్మత్‌తో పాటు అభయ్ ఉదయ్ సింగ్, నితేష్, రోషన్ అనే మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం, బెదిరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు

ఈ గొడవకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. సీఎం సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధి బాధ్యతలు చూస్తున్న అధికారిపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

-మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లపై క్షేత్రస్థాయి తనిఖీ
-అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన



మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి మార్కాపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.నామినేషన్ల స్వీకరణకు అవసరమైన స్టేషనరీ, రిజిస్టర్లు, ఇతర రికార్డుల లభ్యతపై అధికారులు ఆరా తీశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సూచనలు

నామినేషన్ కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. కేంద్రం వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అభ్యర్థులు, వారి ప్రతినిధుల రాకపోకల విషయంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని, నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా ఐపీఎస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ దుర్గమ్మకు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటం విరాళం

-శ్రీకాకుళం జిల్లాకు చెందిన భక్తుడు దుర్గా శ్రీనివాస్ సమర్పణ
-494 గ్రాముల బంగారంతో నవరత్నాలతో కిరీటం తయారీ
-దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ ఈ కానుక అందజేత



విజయవాడ, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ భారీ కానుక అందింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ భక్తుడు సుమారు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటాన్ని అమ్మవారికి విరాళంగా సమర్పించారు.వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుర్మినాయుడు, పద్మావతమ్మ దంపతుల కుమారుడైన కె. దుర్గా శ్రీనివాస్ ఈ కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు. 494 గ్రాముల స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ కిరీటంలో ఎరుపు, నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగుల నవరత్నాలను పొదిగారు.దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గా శ్రీనివాస్ ఈ కిరీటాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శీనానాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతోనే ఈ కానుకను సమర్పించానని, పవిత్రమైన నవరాత్రుల సమయంలో కిరీటాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు, దర్శనాల నడుమ ఈ విరాళం అందడం విశేషం

లలితా త్రిపుర సుందరిగా బెజవాడ దుర్గమ్మ.. పోటెత్తిన భక్తులు

-అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
-శ్రీ చక్ర అధిష్టాన దేవతగా, మోక్ష ప్రదాయినిగా లలితా దేవికి పూజలు
-అమ్మవారిని దర్శించుకుని ఏర్పాట్లను ప్రశంసించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన గురువారం కనకదుర్గమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకునేందుకు తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు భారీ సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు

శ్రీచక్ర అధిష్టాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రానికి అధిదేవతగా లలితా దేవిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. ప్రకృతి శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని ఈ రోజు దర్శించుకుంటే సకల సంపదలు, సౌభాగ్యాలు చేకూరుతాయని, మోక్షం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. చిరునవ్వులు చిందిస్తూ, చేత చెరుకుగడను ధరించి, పరమశివుని అంకపీఠంపై ఆసీనురాలై ఉన్న అమ్మవారికి ఇరువైపులా లక్ష్మీ సరస్వతులు వింజామరలు వీస్తున్నట్లుగా ఈ అలంకారాన్ని తీర్చిదిద్దారు.రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుర్గమ్మను దర్శించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాన్య భక్తుల కోసం ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు

జనసేనలో చేరిన ప్రజారాజ్యం పార్టీ మాజీ నేత బైరా దిలీప్

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్
-గతంలో ప్రజారాజ్యం పార్టీ తరఫున సత్తెనపల్లి నుంచి పోటీ



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : ప్రజారాజ్యం పార్టీ మాజీ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, బైరా ఫౌండేషన్ అధినేత బైరా దిలీప్ చక్రవర్తి జనసేన పార్టీలో చేరారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నరసరావుపేట ప్రాంతానికి చెందిన దిలీప్ చక్రవర్తి, గతంలో ప్రజారాజ్యం పార్టీ తరఫున సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు.మెగా కుటుంబంతో దిలీప్ చక్రవర్తికి సుదీర్ఘ కాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గతంలోనూ జనసేన పార్టీతో కలిసి పనిచేసిన ఆయన, తదనంతర కాలంలో వ్యాపార వ్యవహారాలపై దృష్టి సారించేందుకు రాజకీయాలకు తాత్కాలికంగా విరామం ఇచ్చారు. తాజాగా మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకుని, ఆయన తిరిగి జనసేన గూటికి చేరారు.ఈ సందర్భంగా దిలీప్ చక్రవర్తి తాను రచించిన 'లైఫ్ హ్యాక్స్' పుస్తకాన్ని పవన్ కల్యాణ్‌కు బహూకరించారు. అనంతరం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు

ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణే లక్ష్యం



-సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా..
-పోలీస్ అధికారులకు బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాలు

బాపట్ల,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఎన్నికల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. గత ఎన్నికల్లో ఘర్షణలు, వివాదాలకు కారణమైన వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం బైండోవర్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ పదేపదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలి

జిల్లా సరిహద్దులతో పాటు అవసరమైన అంతర్గత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాను అడ్డుకోవాలని ఆదేశించారు. ఎస్ఎస్‌టీ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్ మొబైల్స్, షాడో టీమ్‌లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఎన్నికల ఉల్లంఘనలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తనిఖీల సమయంలో సంబంధిత చట్టాలు, ఎన్నికల నియమావళి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలి

సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలని, నాకాబందీ చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల సమయంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఆపరేషన్ త్రిశూల్‌ను పటిష్టంగా అమలు చేయాలి

జిల్లాలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ఆపరేషన్ త్రిశూల్‌ను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మత్తుపదార్థాల కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై నిఘా కొనసాగించాలని, పదేపదే అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం అమలుకు చర్యలు చేపట్టాలన్నారు.

మహిళా సంబంధిత నేరాలపై కఠినంగా వ్యవహరించాలి



మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఇతర మహిళా సంబంధిత నేరాలపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు 'శిరోరక్ష--ప్రాణరక్ష' కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని, ట్రాఫిక్ నిబంధనల అమలును పర్యవేక్షించాలని ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నాడ్‌గ్రిడ్, సీసీ కెమెరా 360 వంటి సాంకేతిక వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు.

ప్రత్యేక ఎలక్షన్ సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు, విద్వేషపూరిత ప్రచారంపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే, వర్గాల మధ్య ఉద్రిక్తతలకు కారణమయ్యే సమాచారాన్ని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా స్వీకరించి స్పందించేందుకు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్ సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించాలి

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

జిల్లాలో సజావుగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు





-జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత
-జిల్లాలో ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయి సన్నద్ధత
-అధికారులకు శిక్షణ పూర్తి, -రిజర్వేషన్లు మరియు గెజిట్ నోటిఫికేషన్లు జారీ

మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, షెడ్యూల్ మరియు ఇతర ముఖ్యమైన అంశాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.

ఎన్నికల ప్రధానాంశాలు మరియు షెడ్యూల్ వివరాలు:

జిల్లాలో మొదటిగా ఎంపీటీసీలు, ఆ తర్వాత జెడ్పీటీసీలు, చివరి దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో పొదిలి తప్ప మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి మున్సిపాలిటీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

మొత్తం 100 వార్డుల్లోని 163 పోలింగ్ స్టేషన్లలో అర్బన్ లోకల్ బాడీల ఎన్నికలు ఖరారు చేయబడి, వాటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని వెల్లడించారు.?ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినందున, అక్టోబర్ 16వ తేదీన సంబంధిత ఎన్నికల అధికారులు నోటీసు జారీ చేయడం ద్వారా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నామినేషన్ల స్వీకరణ ఉదయం 11:00 గంటల నుంచి

నామినేషన్ల స్వీకరణ ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కేవలం నిర్దేశిత ప్రాంతాలలో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు. నామినేషన్లు అక్టోబర్ 16, 17, 18 తేదీలలో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు. ?అక్టోబర్ 19న తనిఖీ ఉంటుందని, అక్టోబర్ 21 వరకు ఉపసంహరణ గడువని, ఆ తర్వాత తుది అభ్యర్థుల జాబితా అదే రోజున ఖరారు చేయబడుతుందని తెలిపారు.?ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియ అక్టోబర్ 28వ తేదీన జరుగుతుందని వెల్లడించారు.

ఎన్నికల సిబ్బంది శిక్షణ మరియు పకడ్బందీ ఏర్పాట్లు:

ఎన్నికలకు సంబంధించి జిల్లా అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు.?జిల్లా లోని హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్ల వివరాలు రెవెన్యూ మరియు పోలీసు సంయుక్త ఆధ్వర్యంలో ఖరారు చేయబడి, బందోబస్తు ఏర్పాట్లు, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అన్ని చర్యలు పకడ్బందీగా చేపడుతున్నామని వ్యాఖ్యానించారు.?అవసరమైన చోట అదనపు సిబ్బంది, శాంతి భద్రతల పరిరక్షణకు బలగాలు, ఎం.సీ.సీ అమలుకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టీ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ప్రవర్తించాలన్న కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి (ఎం.సి.సి) లోబడి ప్రవర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.?జిల్లాలో ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, నిజాయితీగా, నచ్చిన అభ్యర్థికి ఓటు వేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, పూర్తి స్థాయిలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎస్పి పంకజ్ కుమార్ మీనా, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓ.ఎస్.డి నవజ్యోతి మిశ్రా, డిఆర్ఓ శ్రీదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

మున్సిపల్ పోరుకు వైసీపీ అభ్యర్థులు ఖరారు..
మేయర్, చైర్మన్ అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల

-మేయర్లు, చైర్మన్ల పూర్తి జాబితాను విడుదల చేసిన వైసీపీ అధిష్ఠానం

-వైఎస్ జగన్ ఆమోదంతో తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన

-జాబితాలో మహిళలు, బీసీ, ఎస్సీ వర్గాలకు గణనీయమైన ప్రాధాన్యం

-7 కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలు,

-6 నగర పంచాయతీలకు అభ్యర్థుల పేర్లు వెల్లడి

తాడేపల్లి, అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమరానికి వైసీపీ పూర్తిస్థాయిలో సిద్ధమైంది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్మన్ అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం అధికారికంగా పత్రికా ప్రకటన ద్వారా అభ్యర్థుల పూర్తి జాబితాను విడుదల చేసింది. మొత్తం 27 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, సామాజిక సమీకరణాలు, మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేసినట్లు స్పష్టమవుతోంది.

7 కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులు వీరే...
వైసీపీ ప్రకటించిన జాబితా ప్రకారం, ఏడు కీలక నగర పాలక సంస్థలకు మేయర్ అభ్యర్థులను ఖరారు చేశారు.
విజయనగరం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): కోలగట్ల శ్రావణి (వైశ్య)
విశాఖపట్నం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వరుదు కల్యాణి (కాపు వెలమ)



ఏలూరు (బీసీ): గంటా మోహన్ రావు (తూర్పు కాపు)
మచిలీపట్నం (బీసీ – మహిళ): లంకా జ్యోతి (తూర్పు కాపు)
ఒంగోలు (అన్‌రిజర్వ్‌డ్): కుప్పం ప్రసాద్ (వైశ్య)
నెల్లూరు (అన్‌రిజర్వ్‌డ్): ఆనం విజయ్ కుమార్ రెడ్డి (రెడ్డి)
కడప (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బండి దీప్తిరెడ్డి (రెడ్డి)

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ అభ్యర్థులు...
రాష్ట్రవ్యాప్తంగా 14 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు చైర్మన్ అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది.
మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల జాబితా...
ఇచ్ఛాపురం (బీసీ – మహిళ): పిలక రాజ్యలక్ష్మి (రెడ్డిక)
పలాస-కాశీబుగ్గ (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): తలసు శ్రీ పద్మ (కళింగ వైశ్య)
నర్సీపట్నం (బీసీ – మహిళ): చింతకాయల అనిత (కాపు వెలమ)
యలమంచిలి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బొద్దపు తులసి (కాపు)
తుని (బీసీ – మహిళ): పిట్ల రామ తులసి (శెట్టిబలిజ)
కొవ్వూరు (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మన్నె పద్మ (కమ్మ)
రామచంద్రాపురం (బీసీ): చింతపల్లి నాగేశ్వరరావు (శెట్టిబలిజ)
కొండపల్లి (ఎస్సీ – మహిళ): నల్లమోతు తేజస్విని (మాదిగ)
తెనాలి (అన్‌రిజర్వ్‌డ్): మద్దాలి శేషాచలం (వైశ్య)
చీరాల (ఎస్సీ – మహిళ): డాక్టర్ ఇస్తార్ల షెర్లీ (మాల)
బద్వేల్ (అన్‌రిజర్వ్‌డ్): రాచపూడి వెంకట సాయి కృష్ణ (వైశ్య)
ప్రొద్దుటూరు (అన్‌రిజర్వ్‌డ్): పొర్రెడ్డి నరసింహారెడ్డి (రెడ్డి)
పులివెందుల (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వైయస్ ప్రమీలమ్మ (రెడ్డి)
మదనపల్లె (బీసీ): జింకా చలపతి (బోయ)

నగర పంచాయతీ ఛైర్మన్ అభ్యర్థులు...
యలేశ్వరం (ఎస్సీ – మహిళ): బదిరెడ్డి ఆశాలత (మాదిగ)
వుయ్యూరు (ఎస్సీ): పైడముక్కల దివ్య (మాదిగ)
గురజాల (అన్‌రిజర్వ్‌డ్): పోలు వీరారెడ్డి (రెడ్డి)
కనిగిరి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): పులి శాంతి రెడ్డి (రెడ్డి)
బుచ్చిరెడ్డిపాలెం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): షేక్ షకీలా బేగం (ముస్లిం)
కమలాపురం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మార్జుల కవిత (రెడ్డి)
పార్టీ విడుదల చేసిన ఈ జాబితాలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. మొత్తం 27 స్థానాల్లో 14 స్థానాలు మహిళలకే కేటాయించడం విశేషం. అదేవిధంగా, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు కూడా గణనీయమైన సంఖ్యలో అవకాశాలు ఇచ్చారు. ఈ ప్రకటనతో ఆయా నగరాలు, పట్టణాల్లో ఎన్నికల సందడి అధికారికంగా మొదలైంది. పార్టీ ప్రకటించిన అభ్యర్థులు త్వరలోనే నామినేషన్లు దాఖలు చేసి, ప్రచార బరిలోకి దిగనున్నారు

ప్రియుడి బెయిల్ కోసం డ్రగ్స్ క్యారియర్‌గా మారిన యువతి.. విజయవాడలో అరెస్ట్

-విజయవాడ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్‌తో పట్టుబడ్డ నాగసౌమ్య

-జైల్లో ఉన్న ప్రియుడి బెయిల్ డబ్బుల కోసం కమీషన్‌కు ఒప్పుకున్నట్లు వెల్లడి

-బెంగళూరు నుంచి 110 గ్రాముల ఎండీఎంఏ తీసుకొస్తుండగా అరెస్ట్

-తప్పించుకున్న ప్రధాన నిందితుడు బషీర్‌ను కూడా పట్టుకున్న పోలీసులు



విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
జైలులో ఉన్న తన ప్రియుడికి బెయిల్ ఇప్పించేందుకు అవసరమైన డబ్బు సమకూర్చుకునే క్రమంలో డ్రగ్స్ సరఫరా చేస్తూ ఓ యువతి పోలీసులకు పట్టుబడింది. విజయవాడ రైల్వే స్టేషన్‌లో మంగళవారం అర్ధరాత్రి ఆమెను అరెస్ట్ చేసిన పోలీసులు, ఆమె వద్ద నుంచి 110 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం..
విజయవాడ పటమటకు చెందిన నాగసౌమ్యకు మాదక ద్రవ్యాల అలవాటు ఉంది. ఆమె ప్రియుడు కాశీవర్ధన్ మూడు నెలల క్రితం డ్రగ్స్ సరఫరా కేసులో చిత్తూరులో అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. అతడి బెయిల్ కోసం అవసరమైన నగదు లేకపోవడంతో, నాగసౌమ్య డ్రగ్స్ క్యారియర్‌గా మారాలని నిర్ణయించుకుంది.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో నిఘా బృందాలు
విజయవాడ కృష్ణలంకకు చెందిన డ్రగ్స్ సరఫరాదారు బషీర్, బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొస్తే రూ. 50 వేల కమిషన్ ఇస్తానని నాగసౌమ్యను ప్రలోభ పెట్టాడు. దీంతో ఈ నెల 13న ఆమె బెంగళూరు లోని యలహంకకు వెళ్లి, అక్కడ ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి రెండు ప్యాకెట్లలో ఉన్న 110 గ్రాముల ఎండీఎంఏను తీసుకుంది. అనంతరం బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలులో విజయవాడకు బయలుదేరింది.ముందస్తు సమాచారంతో ఈగల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ రమణ బృందాలు విజయవాడ రైల్వే స్టేషన్‌లో నిఘా ఉంచాయి. రైలులో పోలీసుల తనిఖీలను గమనించిన నాగసౌమ్య, ఈ విషయాన్ని బషీర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో అతడు స్టేషన్ నుంచి పరారయ్యాడు. పోలీసులు నాగసౌమ్యను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఆమె ప్యాంటు లోపల ప్రత్యేకంగా కుట్టించుకున్న జేబులో దాచిన డ్రగ్స్ ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న బషీర్‌ను కూడా బుధవారం విజయవాడలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు

జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు..
వైసీపీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

-జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసీపీ అభ్యర్థన

-నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా జరగాలంటున్న పిటిషనర్

-కేవలం అనుమానాలతో ఆదేశాలివ్వలేమన్న ఈసీ, ప్రభుత్వం

-ఇతర రెండు పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ప్రతి జిల్లా కేంద్రంలో ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. బుధవారం ఇరుపక్షాల వాదనలు విన్న



న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.
పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వీరా రెడ్డి వాదనలు వినిపిస్తూ..
సాధారణ నామినేషన్ కేంద్రాలు సరిపోవని, అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి జిల్లా కేంద్రంలో అదనపు కేంద్రాలు అవసరమని కోర్టుకు విన్నవించారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.
కోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాదులు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాల శ్రీనివాస్, ఎన్నికల సంఘం తరఫున న్యాయవాది అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల సమయం ఉంటుందని, ఎవరైనా అడ్డుకుంటే ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందని తెలిపారు. కేవలం అనుమానాల ప్రాతిపదికన న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రాల్లో నామినేషన్ కేంద్రాల ఏర్పాటు అనేది ఎన్నికల అధికారి విచక్షణకు లోబడి ఉంటుందని, ప్రస్తుత నిబంధనల్లో దానికి అవకాశం లేదని వివరించారు. ఇప్పటికే నామినేషన్, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కోర్టుకు నివేదించారు.
స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలి
ఇదే సమయంలో, స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలని, కుల ధ్రువీకరణ, నిరభ్యంతర పత్రాలను సకాలంలో జారీ చేయాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన మరో రెండు పిటిషన్లపై విచారణను జస్టిస్ వి. సుజాత గురువారానికి వాయిదా వేశారు

స్థానిక ఎన్నికల్లోనూ కలిసే బరిలోకి..
టీడీపీ-జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి

-స్థానిక ఎన్నికలపై టీడీపీ-జనసేన చర్చలు సఫలం

-2024 తరహాలోనే కలిసే పోటీకి నిర్ణయం

-రెండు రోజుల్లో ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామన్న నేతలు

-2029 ఎన్నికల్లోనూ పొత్తు కొనసాగుతుందని స్పష్టం



ఏ ఒక్క స్థానమూ ఖాళీగా ఉండకూడదు...వైసీపీ కీలక వ్యూహం

-క్షేత్రస్థాయిలోనే ఉండాలని పార్టీ పరిశీలకులకు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశం

-నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు అభ్యర్థులకు అండగా ఉండాలని సూచన

-అభ్యర్థులపై ఉన్న కేసుల వివరాలు సులభంగా పొందేలా చూడాలని ఈసీకి వినతి

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయడంతో, ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఎన్నికల కార్యాచరణను ముమ్మరం చేసింది. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని ఏ ఒక్క స్థానిక సంస్థ స్థానాన్ని కూడా వదలకుండా అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల పరిశీలకులు, సమన్వయ బృందాలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత వేగంగా సాగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక, ధ్రువపత్రాల సేకరణ, నామినేషన్లు, ప్రచారం వంటి కార్యకలాపాలన్నీ ఏకకాలంలో పూర్తి చేయాలని



సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు పరిశీలకులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు తమ కుల ధ్రువీకరణ, నిరభ్యంతర పత్రాలను తక్షణమే సిద్ధం చేసుకోవాలని కోరారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే వాటిని వీడియో సాక్ష్యాలతో సహా నమోదు చేయాలని స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘానికి వినతిపత్రం
మరోవైపు, వైసీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు, అభ్యర్థులపై వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పూర్తి వివరాలు (కేసు నంబర్లు, స్టేషన్ల పేర్లు) తెలియక నామినేషన్ల సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల, ఆధార్ నంబర్ ఆధారంగా అభ్యర్థులపై ఉన్న కేసుల జాబితాను లేదా కేసులు లేవనే ధ్రువీకరణను 24 గంటల్లోగా స్థానిక పోలీస్ స్టేషన్ల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. క్షేత్రస్థాయి బృందాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు రోజువారీ నివేదికలు పంపేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు సజ్జల వెల్లడించారు

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు విజయవంతంగా ముగిసినట్లు జనసేన నేతలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం రాత్రి జనసేన విప్ పి. హరిప్రసాద్, మరో నేత పెండెం దొరబాబుతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, 2024 అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితోనే బరిలోకి దిగుతామని వారు స్పష్టం చేశారు.
గెలుపు అవకాశాలనే ప్రామాణికంగా తీసుకుని సీట్ల కేటాయింపు
కేవలం గెలుపు అవకాశాలనే ప్రామాణికంగా తీసుకుని సీట్ల కేటాయింపు జరిగిందని వారు తెలిపారు. సీట్ల సంఖ్య కంటే విజయమే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఏ పార్టీ ఎక్కడెక్కడ పోటీ చేస్తుందనే వివరాలతో పాటు, ఉమ్మడి అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేస్తామని వెల్లడించారు. ఇరు పార్టీల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగానే సీట్ల సర్దుబాటు
2024 ఎన్నికల్లో ప్రజలు కూటమిని విశ్వసించి ఓటేశారని, ఆ తీర్పును తాము గౌరవిస్తామని నేతలు పేర్కొన్నారు. కూటమిలో విభేదాలు ఉన్నాయంటూ సాగుతున్న ప్రచారానికి తావు ఇవ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదే పొత్తు 2029 ఎన్నికల్లోనూ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగానే సీట్ల సర్దుబాటు జరిగిందని నేతలు వివరించారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్



దిల్‌సుఖ్‌నగర్,అక్టోబర్15 జర్నలిస్ట్ డైరీ :
దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నారం ప్రాంతంలో అమ్మవారి 26వ వార్షికోత్సవం, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్, తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అరిగే ఐలేష్ కుర్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో రాచకొండ సతీష్, ఎలిమినేటి ప్రవీణ్ గౌడ్, ఎలిమినేటి మధు గౌడ్, ఎలిమినేటి జంగా గౌడ్, చేగూరి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు భక్తిభావంతో వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథుల రాకతో నిర్వాహకులు, భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను, భక్తిభావాన్ని పెంపొందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీలను
ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండలో 70వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ప్రారంభం





ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 15 జర్నలిస్ట్ డైరీ :
చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడల ద్వారా క్రమశిక్షణ పట్టుదల నాయకత్వ లక్షణాలను మార్చుకోవచ్చని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహిస్తున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య లాన్ టెన్నిస్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ పోటీల్లో అండర్-17, అండర్-19 విభాగాల్లో బాలబాలికలు పాల్గొంటున్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను అలవర్చుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభను నిరూపించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్, నిర్వాహకులు, అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు
యువత భాగస్వామ్యం కీలకం





-పేస్ కళాశాలలో ఈగిల్, సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

-రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా జాతీయ మోటార్ సైకిల్ ర్యాలీకి ప్రకాశం పోలీసుల ఘన స్వాగతం



ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
దేశ ఐక్యత, సమగ్రతను చాటడంతో పాటు మాదక ద్రవ్యాల నిర్మూలనపై యువతలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు, ఈగిల్ బృందం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఐజీపీ, ఈగిల్ విభాగం ఆదేశాల మేరకు గుంటూరు రేంజ్, ప్రకాశం జిల్లా ఈగిల్ సెల్స్, సీఆర్పీఎఫ్ బృందం సమన్వయంతో టంగుటూరు మండలం వల్లూరులోని పేస్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

'బ్రేక్ ది సైలెన్స్ -- ఆపరేషన్ త్రిశూల్'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు, విద్యాభ్యాసంపై ప్రభావం, కుటుంబ సంబంధాలు, సామాజిక జీవనం, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై పడే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. తోటివారి ఒత్తిడి, ఉత్సుకత, తప్పుదారి పట్టించే ప్రభావాల కారణంగా యువత వ్యసనాలకు బానిసయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు ప్రలోభపెట్టే వారి ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన కార్యకలాపాలు గుర్తించినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, విద్యార్థులు తమ కుటుంబాలు, స్నేహితులు, సమాజంలో మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు చట్ట అమలు సంస్థలకు సహకరించాలని సూచించారు.

జాతీయ మోటార్ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం

రాష్ట్రీయ ఏక్తా దివస్ -- 2026 సందర్భంగా సీఆర్పీఎఫ్ సిబ్బంది అక్టోబర్ 10 నుంచి 26 వరకు అండమాన్ నికోబార్ దీవుల నుంచి గుజరాత్ వరకు జాతీయ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ ప్రకాశం జిల్లాకు చేరుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఈగిల్ బృందం సిబ్బంది డీటీసీ వద్ద ర్యాలీలో పాల్గొన్న సీఆర్పీఎఫ్ బృందానికి ఘన స్వాగతం పలికారు.దేశ ఐక్యత, సమగ్రతను చాటడంతో పాటు మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి యువతను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పోలీసు శాఖ, సీఆర్పీఎఫ్, విద్యాసంస్థలు, ప్రజల సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సరూర్ నగర్ సర్కిల్ విద్యుత్ లైన్ డివిజన్ అధ్యక్షులుగా చెరుకు జనార్ధన్



ఆమనగల్లు,
అక్టోబర్ 15 జర్నలిస్ట్ డైరీ :
తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్‌బి82 సరూర్ నగర్ సర్కిల్ విద్యుత్ లైన్ డివిజన్ అధ్యక్షులుగా చెరుకు జనార్ధన్ ను, కార్యదర్శిగా రమేష్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఉపేందర్, పెద్దలు మరియు సర్కిల్ నాయకుల సమక్షంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన చెరుకు జనార్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశాన్ని ఇచ్చినందుకు, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, సమస్యలు ఏవైనా ఉన్నా పరిష్కార దిశగా ముందుండి పరిష్కరిస్తానని జనార్ధన్ తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో సరూర్ నగర్, చంపాపేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ల విద్యుత్ ఉద్యోగులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా
అమ్మవారి దివ్యదర్శనం..

ప్రత్యేక పూజలు
నిర్వహించిన మేడిపల్లి మాధవి బాల్ రెడ్డి



మిడ్జిల్, అక్టోబర్ 15 జర్నలిస్ట్ డైరీ
మిడ్జిల్ మండల కేంద్రంలోని శ్రీ ఈదమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఈ సందర్భంగా మేడిపల్లి మాధవి బాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కృపతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

లలితా త్రిపుర సుందరీ దేవిగా
దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రత్యేక పూజలో పాల్గొన్న
మిడ్జిల్ వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి.కృష్ణ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మిడ్జిల్ వ్యాపార సంఘం అధ్యక్షులు.గంజి లక్ష్మి, కృష్ణ దంపతులు

మిడ్జిల్, అక్టోబర్ 15,జర్నలిస్ట్ డైరీ :
శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని లలితా త్రిపుర సుందరీ దేవి స్వరూపంలో అలంకరించి అష్టోత్తర పూజలు, కుంకుమార్చన, పుష్పార్చన, హారతులు నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ దంపతులు ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి అనుగ్రహం భక్తులందరిపై ఉండాలని ప్రార్థించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: జిల్లా కలెక్టర్



ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 15 జర్నలిస్ట్ డైరీ :
భారీ వాహనాలు ప్రైవేట్ టాక్సీలను రోడ్ల పక్కన పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ బాయ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. హసన్పర్తి రహదారిపై లైన్ మార్కింగ్ , స్టడీస్ ఏర్పాటు చేయాలని, వంగపహాడ్ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465